RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

తెలంగాణ తల్లి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:38 SUMDAY,JULY 6,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :83 సంచిక :38 ఆదివారం, ఆగష్టు 18, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ఢిల్లీలో ధర్నాలేమిటి..

2

## జంతర్ మంతర్‌ను ఎందుకు మూసేయరు?

## నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు



**ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని**
**డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారన్న మోదీ**
**3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు**
**ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య**

**తెలంగాణ పత్రిక :** ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక 12

## తెలంగాణ ప్రజలకు భారీ గుడ్ న్యూస్

### ప్రభుత్వం నుంచి మూడు శుభవార్తలు.. ఒకేరోజు ప్రారంభం..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలోని ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. ఆగస్ట్ 15న ఒకేసారి మూడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం కార్యక్రమాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించనున్నారు.తెలంగాణలోని ప్రజలకు గుడ్ న్యూస్. రేవంత్ సర్కార్ ఆగస్ట్ 15న ట్రిపుల్ బొనాంజా అందించనుంది. ఒకేసారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల పంపిణీతో పాటు గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ మూడు కీలక కార్యక్రమాలను ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించనుంది. వీటి వల్ల రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందనున్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాంక్యూఆర్ కోడ్‌తో కొత్త స్మార్ట్ కార్డులు తెలంగాణలోని రేషన్‌కార్డుదారులందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించనుడండగా.. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు మిగతా2లో



## ఆటో కార్మికుని కుటుంబానికి 'సిరిసిల్ల తారక రాముడు' అండ

ప్రమాద బీమా ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల :** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో, ఆటో కార్మికులకు అభయమివ్వడంలో బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సిరిసిల్లలో స్వయంగా ఆటో డ్రైవర్ డ్రెస్ వేసుకుని మాట ఇచ్చిన విధంగా, సొంత ఖర్చులతో నియోజకవర్గంలోని ఆటో కార్మికులకు ఆయన చేయించిన ప్రమాద బీమా పథకం నేడు ఒక పేద కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచింది. నాలుగు నెలల క్రితం వేములవాడ గ్రామీణ మండలం మిగతా2లో



## శ్రీశైలానికి పోటెత్తిన వరద

♦875 అడుగులకు చేరువలో జలాశయం నీటిమట్టం ♦ప్రస్తుత నీటి నిల్వ 162 టీఎంసీలు, పూర్తి సామర్థ్యానికి 10 అడుగుల దూరం ♦రెండు రాష్ట్రాల పవర్‌హౌస్‌లలో మొదలైన విద్యుదుత్పత్తి ♦నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న నీటి విడుదల 2

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు



**హైదరాబాద్, ఆగస్టు 8 :** సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, కోసం రూ.5 వేల మిగతా2లో

## 'మహాలక్ష్మి' పథకం విస్తరణ

కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పెరిగిన అర్హుల సంఖ్య

కొత్త లబ్ధిదారుల జాబితా ఫైల్‌ను ఆర్థిక శాఖకు పంపిన పౌరసరఫరాలు

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.90 లక్షల కుటుంబాలకు అందుతున్న సబ్సిడీ

ఆర్థిక శాఖ ఆమోదం తర్వాత నేరుగా ఖాతాల్లోకి సబ్సిడీ జమ 2





## షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ ప్రహారీ కూల్చివేత

మెదక్ జిల్లా జప్తిశివునూర్‌లో షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ ప్రహరీని కూల్చేసిన రైతులు

శతాబ్దాల నాటి దారిని మూసేసి కాంపౌండ్ కట్టారంటూ ఆగ్రహం

తమకు దారి చూపే వరకు తగ్గేదే లేదని హెచ్చరిక

**తెలంగాణ పత్రిక :** పంట పొలాలకు వెళ్లే దారిని మాయం చేశారంటూ ఆగ్రహించిన గ్రామ స్తులు... 2లో

## హైదరాబాద్‌లో బోనాల పండుగ

### నేడు, రేపు నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు..

**తెలంగాణ పత్రిక :** భాగ్యనగరంలో ఆది, సోమవారాల్లో (ఆగస్టు 9, 10 తేదీలలో) జరగనున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపడుతున్నట్లు హైదరాబాద్ 2లో



## మూసీ సుందరీకరణకు తొలి అడుగు



●దసరాలోగా టెండర్ల ప్రక్రియకు సిద్ధమవుతున్న ఎంఆర్‌డీసీఎల్ ●రూ.7,055 కోట్లతో 21 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు ●పనులు ప్రారంభమైన రెండేళ్లలో ఫేజ్-1 పూర్తి చేయాలని లక్ష్యం 12

## ఇరాన్‌తో యుద్ధం నుంచి అమెరికా తప్పుకోవాలి



-ఇరాన్‌తో ఐదు నెలలుగా సాగుతున్న యుద్ధం -అమెరికా ఆయుధ నిల్వలు పడిపోయాయంటూ కథనాలు 2

-యుద్ధం కొనసాగితే ప్రతికూల ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న డాన్ కేన్

తెలంగాణ పత్రిక


# సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

# ఆటో కార్మికుని కుటుంబానికి 'సిరిసిల్ల తారక రాముడు' అండ




కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో, ఆటో కార్మికులకు అభయమివ్వడంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సిరిసిల్లలో స్వయంగా ఆటో డ్రైవర్ డ్రెస్ వేసుకుని మాట ఇచ్చిన విధంగా, సొంత ఖర్చులతో నియోజకవర్గంలోని ఆటో కార్మికులకు ఆయన చేయించిన ప్రమాద బీమా పథకం నేడు ఒక పేద కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచింది. నాలుగు నెలల క్రితం వేములవాడ గ్రామీణ మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బొమ్మనవేని రాజు అనుకోకుండా జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందారు. విషాదంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు సిరిసిల్ల తారక రాముడు ముందుకొచ్చారు. ఆయన చేయించిన ప్రమాద బీమా ద్వారా మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల పరిహార మొత్తాన్ని నేడు నేరుగా అందజేశారు. హఠాత్తుగా కుటుంబ యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి ఈ ఆర్థిక సాయం కొండంత భరోసానిచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమాన్ని, ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని విస్మరించిన తరుణంలో.. ప్రజాప్రతినిధిగా కేటీఆర్ చొరవ తీసుకుని సొంత నిధులతో ఆటో డ్రైవర్లందరికీ ప్రమాద బీమా చేయించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సిరిసిల్ల తారక రాముడు చూపిన ఈ సేవా దృక్పథాన్ని స్థానికులు, ఆటో కార్మిక సంఘాలు తీవ్రంగా ప్రశంసిస్తున్నాయి. ఈ ఆర్థిక సాయం అందజేత కార్యక్రమంలో ఆటో కార్మికులు, గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మణరావు, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచులు కొండ రమేష్, అందె సుభాష్, ఎలగందుల నరసింహులుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బోనాల పండుగ

భాగ్యనగరంలో ఆది, సోమవారాల్లో (ఆగస్టు 9, 10 తేదీలలో) జరగనున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపడుతున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు. లాల్ దర్వాజా, దర్బార్ మైసమ్మ (కార్వాన్), అంబర్‌పేట్ మహంకాళి ఆలయం మరియు చిలకలగూడ శ్రీ కట్ట మైసమ్మ – పోచమ్మ దేవాలయాల వద్ద భక్తుల రద్దీ, ఊరేగింపుల దృష్ట్యా వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలు డ ఊరేగింపుపాతబస్తీలోని లాల్ దర్వాజా శ్రీ మహంకాళి బోనాల సందర్భంగా ఆగస్టు 9న ఉదయం 6 గంటల నుంచి, ఆగస్టు 10న ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపులు ముగిసే వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. ఫలక్‌నుమా, ఇంజిన్ బౌలి వైపు నుంచి ఆలియాబాద్ వైపు వచ్చే వాహనాలను షంషేర్‌గంజ్, గోశాల, తాడ్‌బన్ లేదా ఖిల్వత్ వైపు మళ్లిస్తారు. మహబూబ్‌నగర్ ఎక్స్ రోడ్ నుంచి వచ్చే వాహనాలు ఇంజిన్ బౌలి వద్ద జహనుమా వైపు వెళ్లాల్సి ఉంటుంది. నాగుల్ చింతా, సుధా టాకీస్, రాజన్న బౌలి, కందికల్ గేట్, ఛత్రినాక, గౌలీపురా, ఫతే దర్వాజా, మీర్ కా దైరా మరియు చార్మినార్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు కూడా వివిధ జంక్షన్ల వద్ద మళ్లింపులు ఉంటాయి. పాత చంద్రాయణగుట్ట నుంచి ఛత్రినాక వైపు వచ్చే భారీ వాహనాలను చంద్రాయణగుట్ట, సంతోష్ నగర్ వైపు తిప్పి పంపుతారు. నయాపూల్, గౌలీగూడ, సిద్దియంబర్ బజార్ నుంచి వచ్చే వాహనాలను అఫ్జల్‌గంజ్ వద్ద ముస్లింజంగ్ లేదా శివాజీ బ్రిడ్జ్ వైపు మళ్లిస్తారు. మదీనా ఎక్స్ రోడ్స్ నుంచి ఇంజిన్ బౌలి వరకు ఉన్న ప్రధాన రహదారిని ఊరేగింపు ముగిసే వరకు పూర్తిస్థాయిలో మూసివేస్తారు. ఆర్టీసీ బస్సులు పాత జడీ, అఫ్జల్‌గంజ్, దారుల్ షిఫా, ఛత్రినాక వద్ద నిలిచిపోతాయి. భక్తుల కోసం శాలిబండ పోస్టాఫీసు ఎదురుగా, అల్కా థియేటర్ ఖాళీ స్థలం, ఆర్యవైశ్య మందిరం, ఎణూ స్కూల్ మైదానం, ఫూల్‌బాగ్ చమన్ గ్రౌండ్ మరియు చార్మినార్ బస్ టెర్మినల్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. సాధారణ వాహనాలను మెస్కో కాలేజ్ వద్ద 'వీ ది స్కూల్' మీదుగా మళ్లిస్తారు. టప్పాచబుత్రా నుంచి దర్బార్ మైసమ్మ వైపు వచ్చే వాహనాలను జిర్రా రోడ్డు వైపు, యాదవ్ భవన్ నుంచి వచ్చే వాహనాలను తల్లాగడ్డ వద్ద మళ్లిస్తారు. కార్వాన్ ప్రభుత్వ పాఠశాల మైదానం, తోలి మసీదు ఎదురుగా భక్తుల వాహనాలకు పార్కింగ్ వసతి కల్పించారు.

# ఢిల్లీలో ధర్నాలేమిటి.. జంతర్ మంతర్‌ను ఎందుకు మూసేయరు?

దీనిపై స్పందించిన న్యాయమూర్తి, "అసలు జంతర్ మంతర్‌ను ఎందుకు మూసివేయకూడదు? నా అభిప్రాయం ప్రకారం ఇటువంటి నిరసనలు నగర నడిబొడ్డున జరగకూడదు. అనవసరంగా నగరాన్ని ఎందుకు బందీగా మార్చాలి?" అని వ్యాఖ్యానించారు. నిరసన ప్రదర్శనలు నగరం వెలుపల జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ వాదనలు వినిపిస్తూ, జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా కొనసాగించవచ్చా లేదా అనే అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల నేపథ్యంలో ఆ ప్రాంతంలో సెక్షన్ 144 అమల్లో ఉందని, భారీగా భద్రతా బలగాలను మోహరించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉభయ పక్షాల వాదనలు విన్న హైకోర్టు, పిటిషనర్ దరఖాస్తుపై ఆగస్టు 8లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశిస్తూ పిటిషన్‌ను పరిష్కరించింది. జంతర్ మంతర్‌కు బదులుగా రామ్‌లీలా మైదానం వంటి ప్రత్యామ్నాయ వేదికలను పరిశీలించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇప్పటికే కేంద్రం స్పందన కోరింది.

# ఇరాన్‌తో యుద్ధం నుంచి అమెరికా తప్పుకోవాలి



ఇరాన్‌తో గత ఐదు నెలలుగా సాగుతున్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు పడిపోతుండటంతో... యుద్ధానికి ముగింపు పలకాలనే డిమాండ్లు స్వదేశంలో వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో, అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ జనరల్ డాన్ కేన్, అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కార్యవర్గానికి తీవ్ర హెచ్చరికలు చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. కేవలం వైమానిక దాడులతో నిర్దేశిత లక్ష్యాలను సాధించలేమని, యుఎస్–ఇరాన్ యుద్ధం మరింత విస్తరిస్తే తీవ్ర ప్రతికూల ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ట్రంప్ సలహాదారులకు అంతర్గతంగా స్పష్టం చేశారు. ఈ అంశంపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్‌లతో ఆయన చర్చించినట్లు సమాచారం. మరోవైపు, సుదీర్ఘ వైమానిక దాడుల వల్ల అమెరికాకు చెందిన 80 శాతం మిసైల్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్లు, సగానికి పైగా పేట్రియాట్ క్షిపణులు ఖాళీ అయ్యాయనే కథనాలను ట్రంప్ ఖండించినప్పటికీ, ఆయుధ కొరతపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో యుద్ధానికి ముగింపు పలకాలని డాన్ కేన్ సూచించడం అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తోంది.

# షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ ప్రహరీ కూల్చివేత




పంట పొలాలకు వెళ్లే దారిని మాయం చేశారంటూ ఆగ్రహించిన గ్రామస్తులు... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్‌ను నేలమట్టం చేశారు. మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తిశివునూర్‌లో ఈ ఉదయం ఒక్కసారిగా విరుచుకుపడ్డ రైతులు, శతాబ్దాల నాటి ప్రధాన బాటను మూసివేసి కాంపౌండ్ కట్టడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. గతంలో ఈ సమస్యపై షబ్బీర్ అలీకి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని... పొలాలకు రాకపోకలు బంద్ కావడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని స్థానికులు మండిపడ్డారు. విషయం తెలుసుకుని రంగంలోకి దిగిన పోలీసులు గ్రామస్తులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. పోలీసులతో వాగ్వాదానికి దిగిన స్థానికులు తమకు దారి చూపే వరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేయడంతో జప్తిశివునూర్‌లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఊరిలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

# తెలంగాణ ప్రజలకు భారీ గుడ్ న్యూస్.

తెలంగాణలోని ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. ఆగస్ట్ 15న ఒకేసారి మూడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం కార్యక్రమాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించనున్నారు.తెలంగాణలోని ప్రజలకు గుడ్ న్యూస్. రేవంత్ సర్కార్ ఆగస్ట్ 15న ట్రిపుల్ బొనాంజా అందించనుంది. ఒకేసారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల పంపిణీతో పాటు గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ మూడు కీలక కార్యక్రమాలను ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించనుంది. వీటి వల్ల రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు లబ్ది పొందనున్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాంక్యూఆర్ కోడ్‌తో కొత్త స్మార్ట్ కార్డులు తెలంగాణలోని రేషన్‌కార్డుదారులందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించనుడండగా.. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పంపిణీ చేయనున్నారు. ఈ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు లబ్దిదారుల అడ్రస్, పేర్లు ఉంటాయి. ఇక సీఎం రేవంత్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లబ్దిదారుల వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. ఇక కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక కొత్త పించన్లను ఇప్పటివరకు మంజూరు చేయలేదు. అయితే ఆగస్ట్ 15వ తేదీ నుంచి అర్హులైనవారికి కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. ఇప్పటికే అర్హులైనవారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వారిలో అర్హులను గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చింది. పించన్ సొమ్మును నేరుగా లబ్దిదారుడి బ్యాంక్ ఖాతాలో వేయనున్నారు. గతంలో పోస్టాఫీస్ ద్వారా అందించేవారు. అయితే ఇప్పుడు నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేయనున్నారు.కొత్త పింఛన్ల పంపిణీ దాదాపు 2.50 లక్షల మందికి ఆగస్ట్ 15న పింఛన్లను పంపిణీ చేయనున్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులు చేనేత, గీత కార్మికులు ఇందులో ఉన్నారు. ఇక ఇదే రోజు గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమల్లోకి తీసుకురానున్నారు. ఆన్ లైన్ ఫుడ్, క్యాబ్, గ్రోసరీ డెలివరీ కార్మికులకు అండగా ఈ చట్టం తీసుకోస్తున్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు అమలు చేయనున్నారు. వారికి వేతన కొత, అన్యాయ అంక్షల నుంచి రక్షణ కల్పించనున్నారు. ఈ మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నారు.

# శ్రీశైలానికి పోటెత్తిన వరద..

కృష్ణా నది ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు నుంచి 2,57,059 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయగా, శ్రీశైలం జలాశయానికి 2,11,331 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం అది 874.70 అడుగులకు చేరుకుంది. జలాశయం పూర్తిస్థాయిలో నిండటానికి మరో 10 అడుగుల మేర నీరు చేరాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 162.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రానున్న రెండు, మూడు రోజుల్లో నీటి నిల్వ 200 టీఎంసీలను దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సుమారు 2 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు. భారీగా వరద నీరు వస్తుండటంతో అధికారులు జలవిద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. తెలంగాణ పరిధిలోని ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 21,189 క్యూసెక్కుల నీటిని వినియోగించి 7.319 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో 9,603 క్యూసెక్కుల నీటితో 1.684 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. విద్యుదుత్పత్తి అనంతరం 30,792 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. వీటితో పాటు వెలిగోడుకు 4,000 క్యూసెక్కులు విడుదల చేయగా, శనివారం గోరకల్లు జలాశయానికి మరో 4,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# 'మహాలక్ష్మి' పథకం విస్తరణ..

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక 'మహాలక్ష్మి' పథకాన్ని మరింత మందికి చేరువ చేసేందుకు చర్యలు వేగవంతం చేసింది. ఈ పథకంలో భాగమైన రూ.500కే గ్యాస్ సిలిండర్ సదుపాయాన్ని కొత్తగా మరో 5 లక్షలకు పైగా పేద కుటుంబాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన అర్హుల జాబితాను పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసి, ఆమోదం కోసం ఆర్థిక శాఖకు పంపింది. ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించి, నిధులు విడుదలైన వెంటనే కొత్త లబ్ధిదారులకు సబ్సిడీ అందనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.90 లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయి. 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఈ పథకంపై అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయగా, 'ప్రజా పాలన' కార్యక్రమం ద్వారా దాదాపు 91.49 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం తొలి దశలో 42.90 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు. ఈ లబ్ధిదారుల గ్యాస్ సబ్సిడీ రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో రూ. 723.30 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 1.20 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నప్పటికీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. గతంలో వివాహం చేసుకొని కొత్తగా కాపురం పెట్టిన జంటలకు వేరుగా రేషన్ కార్డులు లేకపోవడం, ఒకే ఇంట్లో రెండు కుటుంబాలు ఉన్నా ఒకే కార్డు ఉండటం వంటి కారణాలతో చాలామంది అర్హులు పథకానికి దూరమయ్యారు. అయితే, ప్రభుత్వం 2025 జనవరి నుంచి 2026 జులై మధ్య కాలంలో పెద్ద ఎత్తున కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది. ఈ కొత్త రేషన్ కార్డులు పొందిన వారు మహాలక్ష్మి పథకం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన పౌరసరఫరాల శాఖ, 5 లక్షలకు పైగా కుటుంబాలను అర్హులుగా నిర్ధారించింది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు రాగానే ఉమ్మడి జిల్లాల వారీగా కొత్త లబ్ధిదారుల జాబితాను విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. అనంతరం సబ్సిడీ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

# ఆగస్టు 10న కార్మికుల హక్కుల కోసం 'జైల్ భరో'ను విజయవంతం చేయాలి

**-చిరు వ్యాపారులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై ఉద్యమించాలి**

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 8



సీఐటీయూ దమ్మపేట: కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు రైతులు, వ్యవసాయ కూలీలు, ఫుట్‌పాత్ చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 10న మండల కేంద్రాల్లో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మునహరి రఘు పిలుపునిచ్చారు. శనివారం దమ్మపేట మండల కేంద్రంలో ఫుట్‌పాత్ చిరు వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునహరి రఘు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా సామాన్య ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకూ తగ్గిపోతోందని అన్నారు. ప్రజల చేతుల్లో డబ్బు లేకపోవడంతో చిరు వ్యాపారులకు బేరాలు తగ్గిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలే తప్ప కొద్దిమంది పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలంగా ఉండటం దురదృష్టకరమన్నారు. చిరు వ్యాపారులకు రక్షణ కల్పించడంతో పాటు వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆగస్టు 10న నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కవులూరి రామకృష్ణ, మధు ప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్త, నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

**-ఎస్పీ నరసింహా ఐపిఎస్**

మునగాల, ఆగష్టు 8, తెలంగాణ పత్రిక



మండల పరిధిలో ముకుందాపురం వద్ద గురువారం రాత్రి 7 గంటల సమయంలో ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి కొడుకులు ఇద్దరూ మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి సంఘటన స్థలాన్ని శనివారం రోజున స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, స్థానిక ఎస్ఐ సంజీవ రెడ్డి, జాతీయ రహదారుల అధికారులతో కలిసి సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు. ఈ సంఘటనకు సంబంధించి పటిష్టంగా దర్యాప్తు చేసి ప్రమాదానికి గల కారణాలను నివేదిక తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారి 65 పై మాధవరం స్టేజి, మొద్దుల చెరువు స్టేజి, మునగాల గ్రామం పరిధి, ముకుందాపురం, ఆకుపాముల గ్రామాల వద్ద ఉన్న తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ పరిశీలించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా లోపాలను త్వరగా సవరించాలని ఆదేశించారు. అనంతరం గ్రామాల వద్ద స్థానిక ప్రజలతో మాట్లాడారు అధికంగా రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యం అజాగ్రత్తతోనే జరుగుతున్నాయని జాతీయ రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పశువులను రోడ్లపైకి వదల వద్దని, వ్యవసాయ పనులు కూలి పనుల నిమిత్తం వెళ్లే వాహనాలు తప్పుడు మార్గంలో తీసుకు వెళ్ళకూడదని సూచించారు. వాహనదారులు గ్రామాల వద్ద వేగ నియంత్రణ పాటించాలని కోరారు. మనం తీసుకునే జాగ్రత్తలే రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షిస్తాయని తప్పకుండా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. స్థానికంగా ప్రజా రవాణా చేసే ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ఇతర వాహనాలకు మార్గాన్ని ఇవ్వాలని తెలిపినారు. మధ్య మధ్యలో వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం, మెసేజ్లు చేయడం పూర్తిగా ఆపేయాలి. ముందు వెళ్తున్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత దూరం పాటించాలి. బ్రేకులు, లైట్లు, టైర్ల కండిషన్‌ను క్రమంగా తనిఖీ చేసుకోవాలి. రాత్రి పూట హైబీమ్ లైట్లను అవసరమైనప్పుడే వాడాలి, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకూడదు అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మెయిన్ వర్క్ షాప్ 1.2 ఎండబ్ల్యూపి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను సందర్శించిన డైరక్టర్ (ఈ&ఎం) ఎం. తిరుమల రావు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 8





శనివారం న కార్పొరేట్ ఏరియాలో ఏర్పాటు చేసిన 1.2 ఎండబ్ల్యూపి రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎపిసెంటర్ భవనంలో ఏర్పాటు చేసిన 70 ఏ డబ్ల్యు పి రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం కార్పొరేట్ ఏరియాలోని మెయిన్ వర్క్‌షాప్‌ను తనిఖీ చేసి, అక్కడ సి ఎన్ సి యంత్రాల ద్వారా వివిధ రకాల కన్వేయర్ రోలర్ల తయారీ అసెంబ్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా డైరక్టర్ (ఈ & ఎం) ఎం.తిరుమల రావు మాట్లాడుతూ మెయిన్ వర్క్ షాప్ లో తయారు చేస్తున్న కన్వేయర్ రోలర్ల నాణ్యతను మరింత మెరుగుపరిచి, అందు బాటులో ఉన్న సిఎంసి యంత్రాలను సమర్థవంతంగా గరిష్టంగా వినియోగిస్తూ అన్ని గనులు, సి హెచ్ పి ఎస్ టి పి పిలకు అవసరమైన కన్వేయర్ రోలర్ల డిమాండ్‌ను తీర్చే విధంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలి అని, సంస్థ అవసరాలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత సమయంలో ఉత్పత్తిని పూర్తి చేయాలి అని తెలిపి అధికారులకు ఉద్యోగులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డైరక్టర్ ( ఈ & ఎం) ఎం.తిరుమల రావు తో పాటు జిఎం(ఈడఏం) డబ్ల్యూ ఎస్ఢ ఈఎం శ్రీనివాసులు , జిఎం ( ఈ & ఎం) సెంట్రల్ వర్క్ షాప్ రామ్ మోహన్, ఎస్ఓ టు జిఎం (ఈ & ఏం) కేశవ రావు, ఎస్ఈ (ఈ & ఎం) నరేందర్, ఉమా మహేశ్వర రావు, , ఏవి రావు, డీవై ఎస్ ఈ ఏ.నరేష్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏరియా జీఎం కార్యాలయం లో సిపిఆర్ అవగాహనా కార్యక్రమం నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 8

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జనరల్ మేనేజర్ సి హెచ్. వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం జనరల్ మేనేజర్ సి హెచ్. వెంకటరమణ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తికి సకాలంలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై ప్రాథమిక అవగాహన, శిక్షణ కలిగి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించే విధంగా ఉద్యోగులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ప్రాథమిక సహాయం అందించే విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జీఎం సూచించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్టు కు గురైన వ్యక్తిని గుర్తించడం, స్పందన శ్వాసను పరిశీలించడం, అత్యవసర వైద్య సహాయం కోసం సమాచారం అందించడం, ఛాతీపై కంప్రెషన్స్ చేయడం, అవసరమైన సందర్భాల్లో ఏ ఈ డి పరికరాన్ని వినియోగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉద్యోగులతో ప్రాక్టికల్‌గా సీపీఆర్ చేయించి, సరైన విధానాన్ని ఎంఆర్ఎస్ వారు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో తొలి కొన్ని నిమిషాలు ఎంతో కీలకమని, వైద్య సిబ్బంది చేరుకునేలోపు సరైన పద్ధతిలో సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఉంటుందని శిక్షకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు , ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఇంచార్జ్ ఎం ఆర్ ఎస్అనంతరామయ్య , ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఐఎన్టియూసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటి యూసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర విభాగ ఆధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## పండుగ సాయన్న సేవలు స్ఫూర్తిదాయకం



తానూర్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రజల కోసం చేసిన సేవలను ధైర్యసహసాలను కొనియాడారు. పండుగ సాయన్న ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సంఘం నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, గ్రామస్తులు ,పాల్గొన్నారు.

## విషాదంలో కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండ



మంగపేట,ఆగస్టు08(తెలంగాణ పత్రిక)

ములుగు జిల్లా మంగపేట మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూకట్ల చంటి తల్లి కూకట్ల సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు జిల్లా నాయకులు తాటి కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, చిట్టిమల్ల సమ్మయ్య, గుండేటి రాజు యాదవ్ తదితరులు చెరుపల్లి గ్రామానికి చేరుకుని సమ్మక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంతిమయాత్రలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అయూబ్, మూగల రమేష్, గాదె శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గుడివాడ శ్రీహరి, బిల్లాటి భాస్కర్, జాడి కృష్ణ, ముప్పారపు సందీప్, కొలుకుల దేవా, పిల్లి ప్రతాప్, కూకట్ల శ్రీను, కూకట్ల సురేష్, నరేష్, కమల్, సాయి, భాను, చంద్రరావు, తరుణ్, కొండల్, బాబు, ప్రశాంత్, వెంకటేష్, లక్ష్మయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొదురుపాక బ్రిడ్జి వద్ద కుళ్లిపోయిన స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. బ్రిడ్జి పక్కన కుళ్లిపోయిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోయినిపల్లి మండల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వెదజల్లినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చాడు, ఎంతకాలంగా అక్కడ ఉన్నాడు అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే మృతికి గల కారణాలు ప్రమాదమా, ఆత్మహత్యా, లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేసిన పోలీసులు, మృతుడి గుర్తింపు కోసం వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహానికి సంబంధించిన పూర్తి వివరాలు, మృతుడి గుర్తింపు అధికారికంగా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



# తెలంగాణ సంప్రదాయాల ప్రతిబింబంగా బోనాలు

-గోరింటాకు వేడుకలు



తానూర్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలో పీఎం శ్రీ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో శనివారం బోనాల పండుగ గోరింటాకు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఇంటి నుంచి గోరింటాకు తెచ్చుకొని సంబరంగా పెట్టుకున్నారు. హెచ్ఎం. సాయిబాబు మాట్లాడుతూ బోనాల పండుగ ప్రాముఖ్యత ,గోరింటాకులతో రోగాల దారి చేరకుండా ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల ప్రత్యేక ప్రదర్శనలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:

భాగ్యరథి డిగ్రీ కళాశాలలో బోనాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు అమ్మవారి వేషధారణతో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. బోనాల పండుగ విశిష్టత, ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నల్ల జైశంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బోనాల పండుగ భక్తి, ఐక్యత, క్రమశిక్షణతో పాటు తెలంగాణ సాంస్కృతిక విలువలను చాటిచెబుతుందని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిని గౌరవిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి బోనాల వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు బోనాల ఆహ్వానాలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలు, శుభకార్యక్రమాలకు హాజరుకావాలని ఆయనను ఆహ్వానించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని శంభీపూర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు బోనాల పండుగ ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ స్కూల్లో ఘనంగా ఆషాఢం మెహందీ వేడుకలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08, తెలంగాణ పత్రిక

విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశంతో మాల్యాల ఆల్ఫోర్స్ స్కూల్లో వారాంతపు కార్యకలాపాల్లో భాగంగా ఆషాఢం మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ చేతులకు అందమైన మెహందీ డిజైన్లు వేయించుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన భారతీయ సంప్రదాయాల్లో ఒక ప్రత్యేకమైన ఆచారమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం గౌరీదేవి అనుగ్రహం, సౌభాగ్యం, ఆనందం కోసం ఆచరించే సంప్రదాయంగా భావిస్తారని పేర్కొన్నారు. అలాగే వర్షాకాలంలో గోరింటాకు ఉపయోగించడం వల్ల ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు మన సంస్కృతి, పండుగలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, ఉత్సాహం, సామాజిక స్పృహ పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికొకరు మెహందీ పెట్టుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు. పలు రకాల ఆకర్షణీయమైన డిజైన్లతో చేతులను అలంకరించుకున్నారు. విద్యార్థుల సందడితో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, వాటి ప్రాధాన్యతను తెలియజేసేలా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కేంద్ర నిధులను గ్రామాల అభివృద్ధికి కేటాయించాలి

-పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలి... సర్పంచుల విజ్ఞప్తి



జగిత్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, ఆగస్టు 8.

జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి బోగ శ్రావణిని ఆమె నివాసంలో నియోజకవర్గానికి చెందిన 16 మంది సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) నిధులను గ్రామాల వారీగా కేటాయించి, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి తదితర పనులు చేపట్టాల్సి ఉందని, నిధుల కొరత కారణంగా పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని సర్పంచులు బోగ శ్రావణి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం తమ వినతులను ఎంపీకి సమర్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సర్పంచుల సమస్యలను బోగ శ్రావణి సానుకూలంగా విన్నారని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ ద్వారా నిధులు మంజూరయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జున్ను రాజేందర్, పొట్టవత్తిని సతీష్, గంగన్న, అయోధ్య గంగాధర్, రవి, మహేష్, వంశీ, సంతోష్, స్వామిరెడ్డి తదితర 16 మంది సర్పంచులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు నేతలకు ఆహ్వానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:





సాయినగర్, అంబేడ్కర్‌నగర్ కాలనీల్లో ఈ నెల 9న నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు పలువురు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, 276వ డివిజన్ నాయకుడు సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగారాయప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శంభీపూర్ కృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యుడు సలీం, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, బాచుపల్లి సీఐ పీడీ నాయుడు, ఎస్ఐలు శ్రీధర్, సంధ్యారెడ్డిలను కలిసి బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనగాం చంద్రయ్య, రాజు, సంగం నర్సింగ్, యాదవ్ నరేందర్, కురుమూర్తి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:

అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గాజులరామారం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న ధైర్యం, ప్రజాసేవా స్ఫూర్తి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శమన్నారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వచ్చే జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుర్గయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షుడు వాసుదేవ్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు యాదగిరి ముదిరాజ్, కోశాధికారి శ్రీధర్ ముదిరాజ్, బీజేపీ నాయకుడు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, రాష్ట్ర యువజన ముదిరాజ్ సంఘం నాయకులు, జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్టు సంఘ నాయకుడు బక్కని పాండురంగం ముదిరాజ్, దేవేందర్‌నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, మహావీర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, శివకుమార్, గోపాల్ ముదిరాజ్, సాకేత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి 'ప్రగతి' బోనాల జాతర వేదిక

రాయికల్ మండల ఆగుస్టు 8(తెలంగాణ పత్రిక):
రాయికల్ తెలంగాణ పల్లె సంస్కృతి పరిమళించింది.. జానపద కళారూపాలు కనువిందు చేశాయి.. బోనాల సందడితో రాయికల్ పురవీధులు మార్మోగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 'ప్రగతి బోనాల జాతర'ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, జోగిని రేణుక,పోతురాజుల విన్యాసాలు, నృత్యాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రగతి ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన శోభాయాత్ర శివాజీ బొమ్మ,పాత బస్టాండ్, మార్కెట్ వీధుల మీదుగా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో పాల్గొనగా.. జోగిని రేణుక విన్యాసాలతో శోభాయాత్రకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. శోభాయాత్రలో ప్రత్యేకంగా రూపొందించిన బోనాల శకటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిభావాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల నృత్యాలు, జానపద కళారూపాల ప్రదర్శనలతో పురవీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. శోభాయాత్ర పోచమ్మ దేవాలయానికి చేరుకున్న అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు



అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పుస్తక విజ్ఞానం అందించడం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద కళారూపాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన పండుగలు మన సంస్కృతికి ప్రతిరూపాలని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకుని, భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే 'ప్రగతి బోనాల జాతర' నిర్వహించినట్లు తెలిపారు.బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీశాయి. జోగిని, పోతురాజుల విన్యాసాలు, నవదుర్గల వేషధారణ, కోలాటం, నృత్యాలు,




యోగ్‌చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రగతి బోనాల జాతర విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ , కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడిలో బోనాల సందడి!

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిన విద్యార్థులు
-పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు
-రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,
ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తూ గోపన్‌పల్లిలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న నియో శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ సందడితో కళకళలాడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, కరస్పాండెంట్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు.బోనాల పండుగ విశిష్టత,



తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యత, ఆధ్యాత్మికతతో పాటు సామాజికంగా ఈ పండుగకు ఉన్న ప్రత్యేకతను విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. పండుగకు సంబంధించిన విశేషాలను తెలుసుకోవడంతో పాటు సంప్రదాయాల పట్ల తమకున్న అభిమానం, ఆసక్తిని విద్యార్థులు చాటుకున్నారు. వేడుకల్లో సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు పోతురాజులుగా చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజుల వేషధారణలో చిన్నారుల నృత్యాలు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ఆసక్తిగా తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా



పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు చిన్ననాటి నుంచే పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ద్వారా భావితరాలకు మన వారసత్వాన్ని చేరవేయవచ్చన్నారు. అందులో భాగంగానే పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి సంప్రదాయ విందులో పాల్గొని బోనాల పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు..

# వేములవాడ పట్టణంలో ఆదివారం నుంచి ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర మహోత్సవాలు



-నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహణ
-అమ్మవార్లకు ప్రత్యేక పూజలు,భజనలు,అభిషేకాలు
-చివరి రోజు ఆలయంలో అరుదైన హోమం,పుష్పాభిషేకం,అన్నదానం
వేములవాడ, ఆగస్ట్, 08, తెలంగాణ పత్రిక.
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి.నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న జాతర మహోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.జాతరలో భాగంగా మొదటి రోజు ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.



మధ్యాహ్నం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు.అనంతరం అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు.రెండో రోజు సోమవారం వికాస తరంగిణి మహిళా బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తి పారాయణం,విశేష భక్తి భజన పాటలతో ఆరాధన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.మూడవ రోజు మంగళవారం ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి,అనంతరం శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.చివరి రోజు బుధవారం ఉదయం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఉజ్జయినీ మహకాళి అమ్మవారు,శ్రీ మహాప్రత్యంగిరా అమ్మవారు,శ్రీ భగలాముఖి అమ్మవార్లకు ఘనంగా పుష్పాభిషేకం నిర్వహించనున్నారు.అనంతరం అమ్మవార్లకు అత్యంత అరుదైన,మహిమాన్వితమైన ప్రత్యేక హోమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమాల అనంతరం



భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పర్యవేక్షిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.నాలుగు రోజుల పాటు కన్నులపండువగా నిర్వహించనున్న అమ్మవారి బోనాల జాతర మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# స్వీట్ల విక్రయాల్లో 'బెస్ట్ బిఫోర్' తేదీని ప్రచురించాలి

-సామజిక వేత్త బాస ప్రకాష్ సూచన ప్రాయం



జగిత్యాల టౌన్, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):
స్వీట్ల విక్రయాల్లో 'బెస్ట్ బిఫోర్' తేదీని తప్పనిసరిగా ప్రదర్శించే నిబంధనలను దేశ వ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ప్రముఖ సామాజిక వేత్త బాస ప్రకాష్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 25న ఎఫ్ఎస్ఎస్ఏఐ జారీ చేసిన నిబంధనల ప్రకారం స్వీట్లపై 'బెస్ట్ బిఫోర్' తేదీని వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సి అవసరం ఉందన్నారు. అయితే దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికీ నిబంధనలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. స్వీట్ షాపుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్--2006 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల ఆరోగ్యం భద్రత దృష్ట్యా దేశ వ్యాప్తంగా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని బాస ప్రకాష్ సూచన ప్రాయంగా ప్రభుత్వానికి సూచించారు.

# పేదరికం చదువుకు అడ్డుకాదు

-ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన పాగి శశాంక్
-సివిల్స్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న శశాంక్‌కు చేయూతనిచ్చిన వైద్యులు



మధిర, తెలంగాణ పత్రిక; ఆగస్టు 8:
పేదరికం ఏ ప్రతిభనూ ఆపలేదు అనడానికి వివిఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి పాగి శశాంక్ ఒక ఉదాహరణగా నిలిచాడు.కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో 10 కి ఏకంగా 9.60 జ:టూ సాధించి కాలేజ్ సెకండ్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు.ఈ సందర్భంగా శశాంక్ ఉజ్వల భవిష్యత్తుకు, ముఖ్యంగా తను కలలు కన్న సివిల్స్ లక్ష్య సాధనకు ఎంఈడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వైద్యులు డాక్టర్ గంగరాజు మాట్లాడుతూ, శశాంక్ ఇదే పట్టుదలతో కష్టపడి చదివి సివిల్స్ సాధించి దేశానికి సేవ చేయాలి అని ఆకాంక్షించారు.డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ,విద్యార్థులు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో చదివి జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. తదనంతరం శశాంక్ ను పలువురు ప్రముఖులు అభినందించారు.అనంతరం శశాంక్ ప్రతిభను గుర్తించి అందజేసిన ఆర్థిక సహాయాన్ని ఆయన తండ్రి పాగి బాలస్వామికి అందజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లలో ఈబీసీ పేదలకు ప్రాధాన్యమివ్వాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:



ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు (ఈబీసీ) కూడా అవకాశం కల్పించాలని జీడిమెట్ల 132వ డివిజన్ రెడ్డి జేఏసీ నాయకుడు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలను కూడా పథకానికి అర్హులుగా పరిగణించి, ఇళ్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్న ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేద కుటుంబాలను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారికి కూడా న్యాయం చేయాలని నరేందర్‌రెడ్డి కోరారు. ఆర్థిక పరిస్థితిని ప్రాతిపదికగా తీసుకుని అర్హులైన పేద కుటుంబాలకు గృహ సదుపాయం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విరూపాక్ష స్వామికి ఎమ్మెల్యే వివేకానంద ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:

131వ డివిజన్ సుదర్శన్‌రెడ్డినగర్‌లోని విరూపాక్ష, పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని విరూపాక్ష శివ పంచాయతన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను శాలువాతో సత్కరించారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ప్రణవ్‌గౌడ్, బల్బిన్, సుదర్శన్‌రెడ్డినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.బాబుగౌడ్, సభ్యులు సతీష్‌గౌడ్, శ్రీనివాస్, శోభన్, జహంగీర్‌గౌడ్, వెంకట్‌రావు, హనుమంతు, నాయకుడు నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన నూతన కమిటీ సభ్యులు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:

130వ డివిజన్ సుభాష్‌నగర్‌లోని ఎస్.ఆర్. నాయక్‌నగర్ నూతన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులు ఐకమత్యంగా ఉండి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. గత కొన్నేళ్లుగా కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఎస్.ఆర్. నాయక్‌నగర్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు బాబీ, మాజీ అధ్యక్షుడు గోగినేని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కిషోర్ రవిచంద్రన్, ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి, జి.ఎస్.కిషోర్, కార్యనిర్వాహక కార్యదర్శి నాగశిరోమణి, కోశాధికారి వర్మ, సంయుక్త కార్యదర్శి రాఘవేంద్రరావు, ఆర్.సురేష్‌నాయక్, చంద్రకాంత్, భాగ్యరావు, యూనస్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మూడు గుళ్లలో బోనాల వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 8:

132వ డివిజన్ జీడిమెట్లలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ చిలుకమ్మ, శ్రీ మహంకాళి, శ్రీ దుర్గాదేవి ఆలయాల (మూడు గుళ్లు) వద్ద బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ హాజరై దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు బల్వంత్‌రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రారెడ్డి, నల్ల వేణు, శంకర్, గణేష్, బల్వంత్, నల్ల ప్రసాద్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు పారిశ్రామిక ప్రోత్సాహం

-ఈ నెల 12న ఔత్సాహిక గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు
-టీఐసీసీఐ ఆధ్వర్యంలో సిద్ధిపేటలో నిర్వహణ
-గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా సమన్వయ కర్త భూక్యా భిక్షపతి నాయక్



నంగునూరు, ఆగస్టు 8(తెలంగాణ పత్రిక):

గిరిజన యువతలో పారిశ్రామిక రంగంపై అవగాహన పెంపొందించి, స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్ధిపేటలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు టీఐసీసీఐ సిద్ధిపేట జిల్లా సమన్వయకర్త భూక్యా భిక్షపతి నాయక్ తెలిపారు. ఈనెల 12వ తేదీన సిద్ధిపేటలోని అక్షయ హోటల్ లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు ఈ సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ), నేషనల్ ఎస్సీ--ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో, ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఐసీసీఐ) సహకారంతో “ఎంటర్‌ప్రెన్యూర్స్ అవేర్‌నెస్ అండ్ స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్” పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సిద్ధిపేట జిల్లా నంగునూరు బద్దిపడగ ఊర తండాలో శనివారం అవగాహన సదస్సు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా గిరిజన యువతను కలిసి కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా భూక్యా భిక్షపతి నాయక్ మాట్లాడుతూ గిరిజన యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఎంఎస్ఎంఈ సంస్థలు, స్టార్టప్‌లు, వ్యాపారులు, విక్రేతలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, స్వయం సహాయక బృందాల సభ్యులు, వ్యాపార రంగంలోకి అడుగు పెట్టాలనుకునే ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఎంఎస్ఎంఈ రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలు, వ్యాపార ప్రారంభానికి అవసరమైన ప్రాథమిక అంశాలు, ఆర్థిక సహకారం, మార్కెట్ అవకాశాలు తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా వెండర్ డెవలప్‌మెంట్, మార్కెట్ లింకేజీ, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య పెంపు, వ్యాపార అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. ప్రభుత్వ సంస్థలు, పెద్ద కంపెనీలతో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకోవడం, మార్కెట్‌ను గుర్తించడం, తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు పొందడం వంటి అంశాలపై కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం అందించనున్నారు. గిరిజన యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించడం, ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. “పాల్గొనండి.. నేర్చుకోండి.. అనుసంధానం చేసుకోండి.. అభివృద్ధి చెందండి” అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దిపడగ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ నాయక్, గిరిజన యువకులు నవీన్ నాయక్, కృష్ణ నాయక్, శేఖర్ నాయక్, సంపత్ నాయక్, ప్రవీణ్ నాయక్, కొండల్ నాయక్, పవన్ నాయక్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి అండ

-అకాల మృతికి సంతాపం.. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



నంగునూరు, ఆగస్టు 8(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండల కేంద్రానికి చెందిన బొజ్జ గోపి అకాల మరణం చెందడం బాధాకరమని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గోపి మృతి విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి, ఆపద సమయంలో నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వారి కష్టాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలిచి, వారికి తోడుగా ఉంటామని పేర్కొన్నారు.

**కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

బాధిత కుటుంబానికి బియ్యం అందజేసి ఆపద సమయంలో అండగా నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్ట సమయంలో స్పందించి సహాయం అందించడం ఎంతో ఊరట ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, పప్పు రాజిరెడ్డి, గోవిందారం రవి, పవన్ రెడ్డి, సంపత్, దీకొండ భాను తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

# మాలలకు రాజ్యాంగబద్ధంగా న్యాయం చేయాలి

- నలుమాల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు జాతీయ మాల మహానాడు యువజన విభాగం.



నంగునూరు, ఆగస్టు 8(తెలంగాణ పత్రిక):

రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగే విధంగా ప్రభుత్వం చేపట్టిన రోస్టర్ పాయింట్ల కేటాయింపును తక్షణమే తిరిగి సమీక్షించాలని జాతీయ మాల మహానాడు యువజన విభాగం సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు నలుమాల నవీన్ డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును వెంటనే సవరించి మాల సామాజిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలని కోరారు. సిద్ధిపేట నంగునూరు మండలం నర్మెటలో శనివారం ఆయన మాట్లాడుతూ, విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించినవని చెప్పారు. వాటి అమలులో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం పారదర్శకమైన విధానాన్ని అనుసరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా అవకాశాల్లో రోస్టర్ పాయింట్లకు కీలకమైన ప్రాధాన్యత ఉందని నవీన్ పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తలెత్తే చిన్నపాటి లోపాలు ఆయా సామాజిక వర్గాల అభ్యర్థుల అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత రోస్టర్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన అవకాశాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మాల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో ముందుకు వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వసతి వంటి సౌకర్యాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం న్యాయబద్ధంగా అమలు అయ్యేలా సంబంధిత శాఖలు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.దమాల సామాజిక వర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నలుమాల నవీన్ డిమాండ్ చేశారు. మాలల ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఆ ప్రణాళిక అమలుకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. మాల సామాజిక వర్గ అభివృద్ధి కోసం మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ 750 కోట్ల బడ్జెట్ నిధులు కేటాయిస్తామని చేవెళ్ల డిక్లరేషన్ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సాక్షిగా ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా, వాటికి కార్యరూపం కల్పించి మాలల అభివృద్ధికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. మాల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక సమస్యలను గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు. మాలల అభివృద్ధికి కేటాయించే నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రోస్టర్ పాయింట్ల అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత వర్గాలతో చర్చించాలని కోరారు. వెంటనే న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు కాపాడే విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయకూడదని కోరారు. రోస్టర్ పాయింట్లను సవరించడం, విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయడం, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని నలుమాల నవీన్ డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ ప్రజా చైతన్య యాత్ర

**-కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన**

**-పెండింగ్ పోడు పట్టాలు, సాగునీరు, ఇళ్ల స్థలాలు, కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

కొత్తగూడెం, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):

ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర జిల్లాలో కొనసాగుతోంది. ఆగస్టు 6 నుంచి 12వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ యాత్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరిస్తూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, నిరంతరం పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల కారణంగా సామాన్య ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని సీపీఐ ఈ యాత్రలో ప్రధానంగా ప్రస్తావిస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం, కార్మిక చట్టాలను బలహీనపరచడం వంటి విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు పార్టీ తెలిపింది.

**రైతు--కార్మిక సమస్యలపై పోరాటం**

రైతులకు పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన సహాయాన్ని అందించాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పోడు పట్టాలను వెంటనే జారీ చేయాలని కోరింది. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని జిల్లాలోని సాగుభూములకు అందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని, నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ కోరింది. అశ్వారావుపేటలో ఇళ్లు కూలిపోవడంతో నిరాశ్రయులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

**పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి**

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. బీపీఎస్, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్, సింగరేణి ఓపెన్‌కాస్ట్ తదితర ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరింది.




ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయాలని, సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతులకు సాగునీరు అందించాలని పార్టీ డిమాండ్లలో పేర్కొంది.

**కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

జిల్లాలోని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని సీపీఐ డిమాండ్ చేసింది. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, డీఎంఎఫ్ వర్కర్లకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని పార్టీ కోరింది.

**విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయాలి**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించి బలోపేతం చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరింది.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని పార్టీ డిమాండ్ చేసింది.

**మహిళలు, దళితులు, ఆదివాసీలపై దాడులు అరికట్టాలి**

మహిళలు, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, వివక్ష, అణచివేతలను అరికట్టాలని సీపీఐ కోరింది. మహిళలకు రాజకీయ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసింది. దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేసి వారికి రక్షణ కల్పించాలని పార్టీ పేర్కొంది.

**ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాలి**

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. నిరుద్యోగ యువతలో పెరుగుతున్న నిరాశను తొలగించేందుకు ఉపాధి అవకాశాలను పెంచాలని కోరింది. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కూడా పార్టీ డిమాండ్లలో పేర్కొంది.



**పాల్వంచ కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మించాలి**

పాల్వంచ కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించాలని సీపీఐ జిల్లా సమితి డిమాండ్ చేసింది. జిల్లాలోని పరిశ్రమలు, వ్యవసాయం, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరింది.

**జిల్లావ్యాప్తంగా యాత్ర**

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆగస్టు 8న భూర్గంపాడు, మోరంపల్లి బంజర్, రంగాపురం, పాల్వంచ టౌన్, కిన్నెరసాని తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఆగస్టు 9 నుంచి 12వ తేదీ వరకు కూడా జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో యాత్ర కొనసాగనుంది.

**యాత్రను విజయవంతం చేయాలని పిలుపు**

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక విలువలను కాపాడేందుకు, ప్రజా హక్కులను సాధించేందుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ప్రజలకు పిలుపునిచ్చింది. రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రకు మద్దతు ఇవ్వాలని కోరింది.

# ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 8

శనివారం కొత్తగూడెం లో జరిగిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో ఐలు రాష్ట్ర మహాసభలను నవంబర్ నెలలో కొత్తగూడెంలో నిర్వహించాలని నిర్ణయించటం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం భద్రాచలం మణుగూరు ఎల్లందు దమ్మపేట ల నుండీ 24 మంది జిల్లా కోర్టు కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు మణుగూరులో నిర్వహించాలని నిర్ణయించారు . ఈ సమాశానికి ఐలు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా



ఐలు జిల్లా అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కే పార్ధసారధి తెలంగాణ బార్ కౌన్సిల్ కు కొత్తగా ఎన్నికయిన తెలంగాణ రాష్ట్ర ఐలు మహిళా వింగ్ కన్వీనర్ చందాల శైలజ ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ ఏడునూతల శ్రీనివాసరావు జలసూత్రం శివరామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఐలు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, రాష్ట్ర కమిటీ కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు ఐలు కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రావిలాల రామారావు కిలారు పురుషోత్తం మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్షుడు పోషం భాస్కర్ దమ్మపేట కోర్టు ఐలు బాధ్యులు వుండతానేని శ్రీనివాస రావు మారం సతీష్ కుమార్ ఐలు జిల్లా కమిటీ సభ్యులు అరికల రవి కుమార్ గడదేసి కాంతయ్య జి. అన్నపూర్ణ టి. సునంద, తెల్లబోయిన రమేష్ ఉప్పు అరుణ్ పిట్టల రామారావు దూదిపాల రవికుమార్ మేదరమెట్ల శ్రీనివాస రావు పద్మావతి శైలజ పాల్గొన్నారు.

# ఆటో కార్మికుని కుటుంబంలో వెలుగులు నింపిన కేటీఆర్




**-ప్రమాద బీమా ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో కార్మికులకు మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సొంతంగా ప్రమాద బీమా చేయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నాలుగు నెలల క్రితం బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనవేని రాజు ఆటో ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి కేటీఆర్ చేయించిన ప్రమాద బీమా కింద మంజూరైన రూ. 5 లక్షల చెక్కును శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటోలు సక్రమంగా నడవక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులకు కేటీఆర్ బీమా చేయించడం ద్వారా భరోసా కల్పించారని నాయకులు తెలిపారు. ప్రమాదంలో ఆటో కార్మికుడు మృతి చెందిన సమయంలో కుటుంబానికి బీమా సొమ్ము అందడం కొండంత అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం కేటీఆర్ తీసుకున్న చొరవను పలువురు కార్మికులు అభినందించారు. భవిష్యత్తులోనూ ఆటో కార్మికులకు అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల గౌరవాధ్యక్షులు బొల్లి రామ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మణరావు, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, సర్పంచులు కొండ రమేష్, అందె సుభాష్, ఎలగందుల నరసింహులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్ లో ఘనంగా బోనాల జాతర



రాయికల్ మండల ఆగుస్టు 8(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ లో ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు . పట్టణంలోని ప్రధాన కూడలిల వద్ద విద్యార్థులు చేసిన బోనాల సంబరాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు పోతరాజుల విన్యాసాలు, పెద్దపులి విన్యాసాలు అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే బోనాలు తెలంగాణకు తరతరాలుగా వస్తున్న సాంప్రదాయమని టెక్నాలజీ ఎంత పెరిగిన సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణకు పట్టుకొమ్మలుగా ఉన్నాయని భారత సంస్కృతిలో హిందూ సాంప్రదాయం ఒక ప్రత్యేకమైనదని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్ ,విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ముధోల్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ఇటీవల అనారోగ్యంతో మృతి చెంది న స్నేహితుని కుటుంబానికి ముధోల్ మండలంలోని అష్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2008-09 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు బాసటగా నిలిచారు. మండలంలోని అష్ట గ్రామానికి చెందిన రావుల దేవన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కుటుంబ పోషణ ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థు లు పోగుచేసిన రూ. 10వేల రూపాయల ను కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. కష్ట సమయం లో స్నేహితులు తోడుగా ఉంటారని విద్యార్థులు తెలిపారు. స్నేహితులు కుటుంబానికి అండగా ఉంటామని ఆర్థిక సాయం అందజేసి భరోసాను కల్పించారు.

## ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్లో బోనాల పండుగ




ముధోల్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలోని ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థులు శివసత్తులు, పోతరా జులు వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనాలను నెత్తిన ఎత్తుకొని అమ్మవార్లకు నైవేద్యాల ను సమర్పించి విద్యార్థులు నృత్యా లు చేశారు. ఈ సందర్భంగా పాఠశా ల ప్రిన్సిపల్ బి. ప్రవీణ్ మాట్లాడు తూ.. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వసానికి, సంస్కృతి వారసత్వానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థులు మన సంస్కృ తి,సాంప్రదాయం తెలుసుకొని వాటిని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి

ముధోల్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని ముదిరాజ్ సంఘభవ నంలో శనివారం బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ఘనంగా జరు పుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. పండుగ సాయన్న కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ అక్షర పాఠశాలలో బోనాలు



ముధోల్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శ్రీ అక్షర పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యా యులు భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పోతరాజు, శివసత్తుల వేషధారణల తో నృత్యాలను చేసి పలువురని ఆకట్టుకున్నారు. ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జరీకోట్ సుభాష్ మాట్లాడుతూ.. తెలంగాణ లోనే బోనాల పండుగ ఎంతో గొప్ప పండుగ అని అన్నారు. పండుగ ప్రాముఖ్యత, సాంస్కృతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయికుమార్, ఉపాధ్యాయులు మధు, సంతోష్, మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కొండముచ్చు మృతి



తానూర్:08ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎల్వి గ్రామంలో కొండముచ్చుకు హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు శనివారం సబ్ స్టేషన్ సమీపంలో కొండముచ్చును కుక్కలు వెంబడించగా ఆ భయంతో పరిగెత్తి సబ్ స్టేషన్ లో ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కింది విద్యుత్ తీగలకు తగిలి షాక్ తో మృతి చెందింది హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. లైన్ మెన్ దీలిప్, పంచాయతీ సిబ్బంది జ్ఞాను,మారొతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల హాస్టల్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి: రవి గౌడ్

-విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం.. తక్షణమే చర్యలు తీసుకోవాలి
-టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08, తెలంగాణ పత్రిక

బోనాల హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని, వాష్‌రూమ్‌లు అధ్వానంగా ఉండటంతోపాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారని తెలిపారు. తల్లిదండ్రులతో కలిసి హాస్టల్‌ను పరిశీలించిన రవి గౌడ్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కొదురుపాక బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల పరిధిలోని మిడ్ మానేరు కొదురుపాక బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండగా, మృతుడు షర్టు, ప్యాంటు ధరించి ఉన్నట్లు బోయినపల్లి పోలీసులు తెలిపారు.మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినా, లేదా తమకు సంబంధించిన వ్యక్తి ఆచూకీ తెలియకపోతే వెంటనే బోయినపల్లి పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:8712656418, 8712537532 బోయినపల్లి పోలీసులు.

# నామినేటెడ్ పదవిలో సీనియార్టీకి గుర్తింపు దక్కేనా

-మన్నెం అప్పారావు పేరుపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తి

దమ్మపేట, తెలంగాణ పత్రిక ఆగస్టు 8





నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సీనియర్ నాయకుడు మన్నెం అప్పారావుకు నామినేటెడ్ పదవిలో అవకాశం దక్కుతుందా.. ప్రస్తుతం దమ్మపేట మండల కాంగ్రెస్ శ్రేణుల్లో ఇదే చర్చగా మారింది. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో అప్పారావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం 1980వ దశకం నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్న మన్నెం అప్పారావు దమ్మపేట మండల రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రెండుసార్లు ప్రజా తీర్పుతో విజయం సాధించి ప్రజాప్రతినిధిగా సేవలందించిన ఆయన, వివాదాలకు దూరంగా ఉంటూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా పేరు పొందారు. క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్‌తో పాటు ప్రజల్లో మంచి పరిచయాలు ఉన్నాయని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. తుమ్మల వెన్నంటి విశ్వాసపాత్రుడిగా.. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మన్నెం అప్పారావుకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. దశాబ్దాలుగా తుమ్మల వెంట నడుస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అప్పగించిన బాధ్యతలను నిర్వహించారు. ఈ విశ్వసనీయత కూడా నామినేటెడ్ పదవి ఎంపికలో ఆయనకు అనుకూల అంశంగా మారుతుందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. కష్టపడే నాయకుడికి అవకాశం ఇవ్వాలి సీనియార్టీ, పార్టీ పట్ల విధేయత, ప్రజాదరణ, క్షేత్రస్థాయిలో బలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మన్నెం అప్పారావుకు నామినేటెడ్ పదవిలో సముచిత స్థానం కల్పించాలని ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ సేవలకు గుర్తింపుగా ఈసారి ఆయనకు అవకాశం దక్కాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపసర్పంచ్‌పై దాడి.. కఠిన చర్యలు తీసుకోవాలి

-రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్

రంగారెడ్డి,ఆగస్టు08( తెలంగాణ పత్రిక):-





రంగారెడ్డి జిల్లా,యాచారం మండల పరిధిలోని ధర్మన్నగూడ ఉపసర్పంచ్ గౌర నాగరాజుపై జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ తీవ్రంగా ఖండించారు.శుక్రవారం యాచారం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగరాజును అభివృద్ధి పనులను అడ్డుకోవడంతో పాటు చేన్నయ్య, శ్రీనివాస్,అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు భౌతికంగా దాడి చేశారని తెలిపారు.ప్రజాప్రతినిధులపై వరుసగా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు.నెల రోజుల క్రితం తక్కళ్లపల్లి తండా ఉపసర్పంచ్‌పై కూడా దాడి జరిగిందని గుర్తుచేశారు.ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.నాగరాజుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.బాధితుడికి న్యాయం జరగకపోతే డీసీపీ,డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని కార్తీక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షులు శివ గౌడ్,ఉపాధ్యక్షులు రోహిత్,మచ్చ అనిల్ కుమార్, రాజు,మధుకర్ రెడ్డి వివిధ మండలాల ఫోరం అధ్యక్షులు,ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట గోవర్ధన్‌కు సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బోయినపల్లి మండలంలోని మనువాడ గ్రామానికి చెందిన కట్ట గోవర్ధన్‌ను నియమించారు. ఈ మేరకు సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నబోయిన తిరుపతియాదవ్ (ఏ.టి. యాదవ్) నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. సర్పంచుల సంఘం అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో, క్రమశిక్ష ణతో నిర్వహిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కట్ట గోవర్ధన్‌కు సూచించారు. సమయాన్ని కేటాయి స్తూ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, స్థానిక సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేయాలని కోరారు.తన నిబద్ధత, కఠోర శ్రమ, మేధస్సుతో సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తన ప్రవర్తన, చర్యల వల్ల సంఘానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, సంఘం నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు.కట్ట గోవర్ధన్‌కు హార్దిక శుభాకాంక్షలు జిల్లా సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన కట్ట గోవర్ధన్‌కు పలువురు సర్పంచులు, నాయకులు, శ్రేయోభిలాషులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

# వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చి ఆసరా కోసం ఎదురుచూస్తున్న వారిని ఆదుకోవాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 8:(తెలంగాణ పత్రిక):-





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి స్వీకరిస్తున్నటువంటి పెన్షన్ల దరఖాస్తులలో వృద్ధాప్య పెన్షన్ లేకపోవడం దారుణమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాల నుండి వయసు పైబడిన వారు ప్రభుత్వ మాకు అండగా ఉంటుందని ఆసరా కోసం మాకు పెన్షన్ ఇస్తారని ఎదురుచూస్తున్నటువంటి వారికి ప్రభుత్వ నిర్ణయం నిరాశను కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కాలం నుంచి ఇబ్బందులు పడుతూ పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారిని వంచించడం దారుణమని వారిని నిరాశ గురి చేయటం అవుతుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేసిందని వాటిలో కొన్ని మాత్రమే అమలు చేస్తుందని ముఖ్యమైన వాటి గురించి పట్టించుకోకపోవడం విచార కరమన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని వేసిన మెట్టపంటలు ఎండిపోతున్నాయని ప్రత్యామ్నాయ చర్యల గురించి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా వృద్ధులకు ఇవ్వాల్సిన ప్రయోజనాలను ఇవ్వాలని వాటి డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు రాగిరెడ్డి, మంగారెడ్డి రామారావు, పాల్గొన్నారు.

# ప్రజా సేవకు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి జీవితం ఆదర్శం

**-తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

ప్రజా సేవకు అంకితమై మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి జీవితం ఆదర్శప్రాయమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలను శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రచారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా తూనం శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతులు మూడు దశాబ్దాలుగా పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. వారి సేవలను గుర్తించిన నియోజకవర్గ ప్రజలు వారి కుటుంబానికి ఎమ్మెల్యే పదవిని అప్పగించారని పేర్కొన్నారు. ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దిశానిర్దేశంలో, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో కలకాలం జీవిస్తూ మరింతగా ప్రజాసేవలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకన్న యాదవ్, నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్‌రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్‌రెడ్డి, జక్కా మహబూబ్‌రెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, జక్కుల రాంరెడ్డి, అచ్చిరెడ్డి, వెంకటాచారి, సురేందర్‌రాజు, ఇంద్రసేనారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, భూసాని రాము, గంజి దేవేందర్‌రెడ్డి, దొంగరి శంకర్, వెంకట్‌రెడ్డి, పింగిలి ఉష, ప్రవీణ్‌యాదవ్, దీకొండ మధు, నల్లపు రాజు, తూర్పాటి రాంబాబు, పంజా కల్పన, బిజ్జాల అనిల్, అశోక్‌రెడ్డి, వెలుగు మహేశ్వరి, అనిత, యశోద, చిదిరాల రవి, లక్ష్మణ్, సంపత్, రమేష్‌నాయక్, సురేష్, శోభ, ఎర్రం రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో ఘనంగా ఝాన్సీ--రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు

**-కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి**

పాలకుర్తి/రాయపర్తి(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ--రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



మాట్లాడుతూ..ఝాన్సీ--రాజేందర్ రెడ్డి దంపతుల జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఎన్నో దశాబ్దాలుగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఝాన్సీ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆమె జీవితం నేటి తరానికి ఓ పాఠ్యగ్రంథం వంటిదని అన్నారు. దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు టీఎం కృష్ణమాచార్యులు, ఏఎంసీ డైరెక్టర్ పూల్లూరి దామోదర్ గుప్తా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఐ.రెడ్డి ఎల్లారెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఇల్లందుల భగవాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్ ఖాన్, కాంచనపల్లి వనజారాణి, గట్టికల్ సర్పంచ్ చెవ్వ హేమలత--కాశీనాథం, పెరికేడు సర్పంచ్ తీగల సాయిలు, కొండూరు సర్పంచ్ రాయిని యాకయ్య, ఓరుగంటి వెంకన్న, చిర్ర మల్లయ్య, డీజే శ్రీను, నరసింహుల రామ్మూర్తి, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడ్ గ్రామానికి తిరిగి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు డిపో అధికారుల హామీ

**-20 రోజుల క్రితం మర్కోడ్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఇల్లందు డిపో కి వినతి పత్రం**

ఆళ్లపల్లి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక)

మండలంలో 20 రోజుల క్రితం మర్కోడ్ గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి మరియు ఉపసర్పంచ్ వగల బోయిన సతీష్ ఇల్లందు ఆర్టీసీ డిపోకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు.ఈ వినతికి స్పందించిన ఇల్లందు ఆర్టీసీ డిపో మేనేజర్ వి. సుభాషిని మరియు అసిస్టెంట్ మేనేజర్ సునీత గారు మర్కోడ్ వరకు గల రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక మర్కోడ్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తులతో



సమావేశమై మాట్లాడారు.ఈ సందర్భంగా డిపో అధికారులు మాట్లాడుతూ గతంలో ఇల్లందు డిపో నుండి మర్కోడ్ కు ఆర్టీసీ బస్సు నడపడం జరిగిందని, అయితే ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోలేదని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి ఆర్టిసి బస్సును మర్కోడ్ కు పంపించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అయితే ఈసారి గ్రామస్తులు తప్పనిసరిగా బస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనీసం తగినంత మంది ప్రయాణికులు లేనిపక్షంలో బస్సును తిరిగి ఆపివేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు.కావున గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, రోజువారీ ప్రయాణాలకు ఆర్టీసీ బస్సును వినియోగించుకోవాలని సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగల బోయిన సతీష్ కోరారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

**-నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**
**-సిఐటియు జిల్లా చంద్రశేఖర్**

కామారెడ్డి ,ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఐటియు యూనియన్ కార్యాలయం లో శనివారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని , ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంక్, రైల్వేస్, పోస్టల్ ,టెలికం, సింగరేణి, విమానాయా తదితర తదితర సంస్థలను ప్రైవేటీకరణ చేయకూడదు. ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలి. మందులపైన ప్రభుత్వాలు విధించిన పనులన్నింటిని రద్దు చేయాలి తదితర డిమాండ్ల సాధనకై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైలు భరో నిరసన కార్యక్రమం లో



భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలో జిల్లాలో ఉన్న అన్ని రకాల కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, సత్యం గ్రామపంచాయతీ జిల్లా అధ్యక్షులు బాల్నర్సు నాయకులు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా బాబాయ్ లక్ష్మి సవిత ఆశా యూనియన్ నాయకులు ఇందిరా రాజశ్రీ మమత మున్సిపల్ యూనియన్ నాయకులు ఆయాజ్ ,మహమ్మద్, సంతోష్, నర్సింగ్ రావు, ప్రభు ఏడారపు రాజు దీవెన శివ రాజవ్వ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ కిష్ట గౌడ్ దుర్గయ్య ప్రమీల అమాలి సంఘం నాయకులు బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సాయిబాబా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా బోనాల పండుగ




ముధోల్, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాల ఆవరణలో భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాచార్యులు సారథి రాజు బోనాల పండుగ విశిష్టత, తెలంగా ణ సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన లు,సంప్రదాయ నృత్యాలు ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠ శాల నిర్వాహకులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ భవన్ లో పండుగ సాయన్న ముదిరాజు జయంతి వేడుకలు



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ నందు శనివారం రోజు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి ఉత్సవాలను ముదిరాజ్ ముఖ్య నాయకులు అందరూ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించరు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన అడుగుజాడల్లో ముదిరాజులందరూ పోరాటం చేయడానికి సిద్ధం కావాలని ఆయన ఆశయ సాధన కోసం ముదిరాజులందరూ అహర్నిశలు కృషిచేసి బడుగు బలహీన వర్గాల అందరికీ ఆశాజ్యోతి కావాలని పిలుపునిచ్చారు. కోలా సైదులు ముదిరాజ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి ఈ కార్యక్రమానికి బిజెపి సైదులు, బంటు లక్ష్మి నారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, నాగరాజు, లింగంపల్లి చిరంజీవి, దాసరాజు జయరాజు, చేగొండి మురళి యాదవ్, పున్న రాములు, రవికుమార్, పరమేష్ గారు, రాజు, నక్క శేఖర్ ముదిరాజ్, కోలా వెంకన్న, కోలా శ్రీనివాసు, కోలా సతీషు, అవతారం మురళి, బంటు లింగయ్య, బంటు శ్రీకాంత్, కోల దుర్గాప్రసాద్, కోలా ఎల్లయ్య, బంటు రమేష్, లింగంపల్లి సీతారాములు, కోలా నాగేందర్, కోలా రాంబాబు, బంటు శ్రీనివాస్,,తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ విభాగంలోని సమస్యలను పరిష్కరించండి



రామకృష్ణాపూర్ - తెలంగాణ పత్రిక

ఐఎన్టియుసి కేంద్ర కమిటీ జాయింట్ సెక్రటరీ జగన్నాథ చారి సెక్యూరిటీ విభాగంలో ఉన్న పలు సమస్యలపై ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సెక్యూరిటీ విభాగంలో ఉన్న సమస్యలపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రెటరీ జంగ శ్రీనివాస్ ఫిట్ సెక్రటరీ కె. ఆర్.సంపత్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రగిరి మురళి పిట్ కమిటీ సభ్యులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల డ్రైనేజీ కష్టాలకు చెక్

ఇల్లంతకుంట ఆగస్టు 8 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట గ్రామం 9వ వార్డులో సంవత్సరాలుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు సర్పంచ్ ఎం.రాజు శాశ్వత పరిష్కారం చూపారు.వార్డు సభ్యులు, ప్రజలు సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి పనులు ప్రారంభించారు. ఇకపై మురుగునీరు నిల్వ ఉండదని సర్పంచ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ కు వార్డు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# సింగూర్ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి

**-వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలి**
**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి, ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

సింగూర్ జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిస్తూ, రానున్న వర్షాలను సద్వినియోగం చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సింగూర్ జలాశయంలో ప్రస్తుతం 4.140 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జలాశయానికి మరమ్మతులు చేపడుతున్నందున పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సుమారు 60 నుంచి 90 రోజుల వరకు తాగునీటి అవసరాలను తీర్చగలదని తెలిపారు. రానున్న రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సింగూర్ జలాశయంలో మరో 4 టీఎంసీల వరకు వరద నీటిని నిల్వ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా



నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రానున్నస్త్ర ఐదారు నెలల పాటు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు.

**జలసిరి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపు**

వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లాలో జలసిరి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీటిని అందించేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి నిర్వహణ, పంటల ప్రణాళికపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూర్, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాల నీటి నిల్వల పరిస్థితి, ఆయకట్టు పంటలకు సాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నీటి పారుదల, భూగర్భ జలాలు, వ్యవసాయ, ఉద్యానవన కామారెడ్డి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. బాన్స్వాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి. కామారెడ్డి వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి. తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎగువ మానేరు ప్రాజెక్ట్ ప్రవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై సిహెచ్ శ్రీకాంత్**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజలకు స్థానిక ఎస్సై శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎగువ మానేరు పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుంచి వరద నీరు విడుదలయ్యే అవకాశం ఉంది ఈనేపథ్యంలో వాగు పరివాక ప్రాంత రైతులు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాగు వైపు వెళ్లరాదు. అలాగే వాగు దాటేందుకు ప్రయత్నించకూడదు. వాగు పరిసర ప్రాంతాల్లో పశువులను మేత కోసం అవతలి గట్టుకు తీసుకువెళ్లడం, వాగు ఒడ్డున కట్టివేయడం వంటి చర్యలు కూడా చేయరాదు. తల్లిదండ్రులు చిన్నారులను వాగుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటిస్తూ తమ ప్రాణాలు, ఆస్తులను కాపాడుకోవాలని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# నూతన సొసైటీ చైర్మన్ చిందల శ్రీనివాస్ రెడ్డి నీ సన్మానించిన షబ్బీర్



కామారెడ్డి, ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మండలం నూతన వ్యవసాయ సహకార సంఘంచైర్మన్ గా చిందల శ్రీనివాస్ రెడ్డి నియమితులైన్నారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసి సొసైటీ చైర్మన్ గా నియమించినందుకు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజగౌడ్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, రాజు, రాజేష్, సీతారాం నాయక్, రమేష్ నాయక్, రమేష్, వెంకటేశ్వర్, సాయిలు, లింగం, కుమార్ గౌడ్ తతిదారులు పాల్గొన్నారు.

# ఇంటి నంబర్ సృష్టించిన ఐదుగురి అరెస్ట్

ఆత్మకూరు ఆగస్టు 08, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో నకిలీ ఇంటి నంబర్, పన్ను అంచనా పత్రం సృష్టించి మోసానికి పాల్పడిన ఐదుగురిని ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై పెద్దాపూర్ పంచాయతీ కార్యదర్శి నాగెల్లి అలియాస్ మారపెల్లి సంపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దాపూర్‌కు చెందిన బలభద్ర రాంబాబు తన ఖాళీ స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నించాడు. ఆ స్థలానికి ఇంటి నంబర్ లేకపోవడంతో త్వరగా నంబర్ పొందేందుకు కంప్యూటర్ ఆపరేటర్ బారుపట్ల సురేష్‌ను సంప్రదించాడు. సురేష్ రూ.10 వేల తీసుకుని 4-168/1 నంబర్, అసెస్‌మెంట్ నంబర్ 944తో ఇంటి పన్ను పత్రాన్ని తయారు చేయించాడు.దఈ క్రమంలో సురేష్, గెడిపె రమేష్ ద్వారా సుందరి ఉదయ్‌కుమార్‌ను సంప్రదించగా, అతను తన సహోద్యోగి మహమ్మద్ అజీజ్ సహాయంతో తెలంగాణ ఈ-పంచాయతీ వెబ్‌సైట్‌లో నకిలీ వివరాలను రూపొందించినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ పత్రాన్ని వాట్సాప్ ద్వారా బలభద్ర రాంబాబుకు పంపినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు బలభద్ర రాంబాబుతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు బారుపట్ల సురేష్, గెడిపె రమేష్, సుందరి ఉదయ్‌కుమార్, మహమ్మద్ అజీజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాలి

**-ట్యాంక్‌బండ్‌పై సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలి**
**-బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు**

ధర్మఘంట ఆగస్టు 08,సూర్యాపేట:

పీడిత, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన తెలంగాణ బంధువు పండుగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పండుగ సాయన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పండుగ సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.ఆనాడే పెత్తందారులను ఎదిరించి పేద, బడుగు బలహీన వర్గాలకు విముక్తి కల్పించేందుకు పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించి, సామాజికంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల చరిత్రను ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ సాయన్న వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధికారికంగా నమోదు చేసి భావితరాలకు అందించాలని కోరారు.తక్షణమే ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్రను చేర్చి, ఆయన పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు, భావితరాలకు పరిచయం చేయాలని కోరారు.పండుగ



సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలను రేపటి తరానికి అందించేందుకు బీసీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరోజు మదనాచారి బీసీ చేసిన నాయకులు కూరాకుల శ్యాంసుందర్ కక్కిరేణి నాగేంద్రబాబు ముత్యం నాగేంద్రబాబు యోగి వీరు నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం



**-చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం**
**-సూర్యాపేటజిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ**

తెలంగాణ పత్రిక ఆగస్టు 08,సూర్యాపేట :

అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ ఆధ్వర్యంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. . మధ్యాహ్నం ఒంటి గంటకు పురపాలక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించి నప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలుతరలి రావాలని కోరారు.ఈ కార్యక్ర మంలో జాతీయ ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు మిద్దె వెంకటయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న మాదిగ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య మాదిగ, జిల్లా నాయకులు మొండికత్తి లింగయ్య మాదిగ, కందుకూరు నాగేశ్వరరావు మాదిగ, ఉప్పల వినోద్ మాదిగ, నారకట్ల ప్రసాద్ మాదిగ, పంది ఏసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-టీబీ నిర్ధారణ పరీక్షలు, చిన్నారుల టీకా కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న

తెలంగాణ పత్రిక ఆగస్టు 08,సూర్యాపేట :

టీబీ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణం లోని 9వ వార్డులోని పాత ఫైర్ స్టేషన్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన టీబీ నిర్ధారణ పరీక్షలు, చిన్నారుల నెలవారీ టీకా కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను క్రమం తప్పకుండా





వాడుతూ టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరి ంచాలని కోరారు. అదేవిధంగా చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను ప్రతి తల్లిదండ్రులు సకాలంలో వేయించాలని సూచిం చారు. నిర్ణీత సమయంలో టీకాలు వేయించడం ద్వారా పిల్లలను పలు వ్యాధుల నుంచి రక్షించవచ్చని తెలిపారు. టీకాలు పిల్లల హక్కు కాగా, వాటిని సకాలంలో వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొ న్నారు. వార్డులోని ప్రతి కుటుంబం ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ పిలుపు నిచ్చారు. ప్రజల ఆరోగ్య పరిర క్షణకు వైద్య ఆరోగ్య శాఖతో కలిసి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఇంచార్జి ఉపేంద్ర, ఏఎన్ఎం వెంకటరమణ, ఆశా కార్యకర్త గంగ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, విమలమ్మ,వార్డు నాయకులు ఈదుల జానయ్య,వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఆలేరు:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుని, ఆలేరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కల్లూరి రామచంద్రారెడ్డి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో ఆయురా రోగ్యాలతో నూరేళ్ల జీవించాలని కోరుకున్నారు. ఈ





కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ యాట శివ,బి ఆర్ ఎస్ ఆలేర్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, జిల్లా నాయకులు కొలుపుల హరినాథ్, బీజన మధు, పాకాల హరీష్, బాలస్వామి, రాములు, రామకృష్ణ, జయ, కొండే సంపత్, జెల్లీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులను ఆదుకోవాలి

-ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి

-ఆర్. కురుమూర్తి (రజక )అడ్వకేట్ కొల్లాపూర్

తెలంగాణ పత్రిక ఆగస్టు8 కొల్లాపూర్:

గత ప్రభుత్వ హయాంలో రజక వృత్తిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని లాండ్రీ షాపులు, సెలూన్లు, దోబీఘా ట్లకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబడింది. ఈ పథకం వల్ల వృత్తిపై ఆధారపడి జీవి స్తున్న వేలాది రజక కుటుంబాలకు కొంత ఆర్థిక ఉపశ మనం లభించింది.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన విద్యుత్ బిల్లుల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం ద ని, విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో రజక వృత్తిదా రులు ఆందోళనకు గురవుతున్నారని కొల్లాపూర్ రజక వృత్తిదారుల సమాఖ్యఅడ్వకేట్ ఆర్. కురుమూర్తి ప్రభు త్వానికి శనివారం ఒక ప్రకట నలో తెలియజేశారు.

రజకులు సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ తమ కుటుం బాలను పోషించు కుంటున్నారని, ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న వారికి విద్యుత్ బిల్లుల భారం మరింత ఆర్థిక సమస్యలకు దారితీస్తుం దన్నారు. గత ప్రభుత్వం ప్రకటించి అమలు చేసిన ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన విద్యుత్ బకాయిలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి, అంతేకా కుండా లాండ్రీ షాపులు, సెలూన్లు, దోబీఘాట్లకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనసా గించాలని డిమాండ్ చేశారు.రజక వృత్తిదారుల సంక్షే మాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి, రజక వృత్తిదారులపై విద్యుత్ బిల్లుల భారం పడకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ బకాయిలను చెల్లించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించకపోతే, రజక వృత్తి దారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య



పద్ధతిలో తదుపరి ఉద్యమ కార్యాచరణను చేపడతామని కొల్లాపూర్ రజక వృత్తిదారుల సమాఖ్య తరపున స్పష్టం చేశారు.

# మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ





తెలంగాణ పత్రిక ఆగస్టు 8 మహబూబ్ నగర్:

నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారు. విద్యను సామాజిక మార్పుకు మూలస్తంభంగా భావించిన ఆయన, తన సొంత నిధులతో విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. గత విద్యా సంవత్సరం 35 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన విద్యా వాలంటీర్ల వ్యవస్థ విశేష ఫలితాలను అందించింది. విద్యార్థుల హాజరు పెరగడం, అభ్యాస నైపుణ్యాలు మెరుగు పడడం, బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెరగ డం వంటి సానుకూల మార్పులు కనిపించాయి. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని విస్తరించి నియోజక వర్గంలోని వంద ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, విద్యావంతులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి, పారదర్శకంగా ప్రత్యేక ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిం చారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించి, 100 మంది విద్యా వాలంటీర్లను ఎంపిక చేసి, వారికి సమగ్ర శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంది ంచారు. ఆగస్టు 8, 9, 10 తేదీలలో మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. నిష్ణాతు లైన అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో బోధన పద్ధతులు, విద్యార్థుల మానసిక స్థితి అవగాహన, సబ్జెక్ట్‌పై పట్టు పెంపు, డిజిటల్ లెర్నింగ్ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ అందిస్తు న్నారు.మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సమర్థవం తంగా కొనసాగుతోంది. వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో మొదటి రోజు శిక్షణ తరగతులు సజావుగా జరిగాయి. వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడటమే కాకుండా, పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశాలు పెరుగుతాయని స్థానికులు మరియు విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మహబూబ్ నగర్ ఫస్ట్ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మొదటి రోజు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందం రజిత (SGT), హిమాబిందు,(SGT )సురేష్,(SGT )ముస్తాక్,(SA మ్యాథ్స్ ), శ్రీనయ్య (SA సోషల్), శ్రీకాంత్ (SA సోషల్), సుష్మిత (SA సైన్స్), , వెంకటయ్య(SA SOCIAL) , శ్రీనివాస్ (సైకాలజిస్ట్), ఫస్సియొద్దిన్(మ్యాథ్స్ ) తదితరులు ఉన్నారు.

## షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ కూల్చివేత



కామారెడ్డి , ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మెదక్ జిల్లానార్సింగి మండలం జాప్తి శివనూరు గ్రామంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి చెందిన ఫార్మ్ హౌస్ ప్రహరీపై ఆ గ్రామస్థులు దాడి చేశారు. తమ పంట పొలాలకు వెళ్లకుండా దారిలో ఫార్మ్ హౌస్ ప్రహరీని కట్టారని ఆరోపిస్తూ గ్రామస్థులు కాంపౌండ్ గోడను కూల్చివేశారు. ఈ విషయాన్ని పలుమార్లు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినప్పటికి స్పందించలేదని గ్రామస్థులు ఆరోపించారు. తమ పొలాల్లోకి వెళ్లే దారి లేక, షబ్బీర్ అలీ నుంచి స్పందన రాకపోవడంతో కాంపౌండ్ కూల్చేయడం జరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇకనైనా తమ పొలాల్లోకి దారి ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటన పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల వరుస వివాదాలు షబ్బీర్ అలీని చుట్టుముడుతుండగా తాజాగా ఈ ఘటన ఎటువైపు దారి తీస్తుందోనన్న చర్చ సాగుతోంది. అయితే కాంపౌండ్ కూల్చివేసిన ఘటనపై ఇప్పటి వరకు షబ్బీర్ అలీ స్పందించలేదు. దీనిపై ఆయన ఎలా స్పందిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## రహదారి పై నిలిచిన నీటి కుంటలో కుర్చోని నిరసన తెలిపిన వార్డు కౌన్సిలర్



కామారెడ్డి ,ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాత్రి కురిసిన వర్షంనికి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి కరీంనగర్ జాతీయ రహదారి అయిన స్టేషన్ రోడ్డు లోని పోలీస్ స్టేషన్ ముందు వరద నీరు ఎటు వైపు కుడా వెళ్లకుండా ఒక ప్రదాన రహదారి ఒక కుంటను, ఒక చెరువును తలపిస్తు రహదారి వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇట్టి వరద నీటి కుంట వల్లన ప్రమాదాలకు గురవుతున్నారు ఇట్టి నీటి కుంటతో ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇదే దారిలో ఉంది రోగులు, క్షతగాత్రులు ఎమర్జెన్సీ సమయంలో 108 వాహనం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విలువైన ప్రాణాలు సైతం గాల్లో కలిసిపోతున్నాయి కామారెడ్డి కరీంనగర్ ప్రదాన రహదారి ఇది ఒక్కటే కావున సమస్యను తోందరగా యుద్ధప్రాతిపదికన పరిష్కరించడానికి అదికారులు చర్యలు తీసుకోవాలి అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించకుంటే అక్కడే దీక్ష చేపడతానని ఆయన అన్నారు.

## వల్లంపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



తెలంగాణ పత్రిక ఆగస్టు 08 కరీంనగర్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను నగరపాలక సంస్థ కరీంనగర్ మూడవ డివిజన్ పరిధిలోని వల్లంపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ సాదినేని లావణ్య- మునిందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినంద నీయమన్నారు.ఈ సందర్భంగా అలకరించిన బోనాలతో ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కనకలక్ష్మి, అంజమ్మ, ఆశా కార్యకర్త మమత, ఆర్పి కనకలక్ష్మి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## హైడ్రా జాబ్స్ కోసం భారీ క్యూ.. సరూర్‌నగర్‌లో రద్దీ



తెలంగాణ పత్రిక ఆగస్టు 8 హైదరాబాద్:

హైదరాబాద్‌లో హైడ్రా ఉద్యోగాల కోసం యువత భారీగా తరలిరావడంతో సరూర్‌నగర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎల్బీనగర్ పరిధిలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉదయం నుంచే ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు చేరుకున్నారు. సమయం గడిచేకొద్దీ అభ్యర్థుల సంఖ్య పెరగడంతో స్టేడియం పరిసరాల్లో భారీగా రద్దీ ఏర్పడింది. ఉద్యోగాల కోసం వచ్చిన యువత పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిల్చున్నారు. హైడ్రా ఉద్యోగాల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. భారీగా యువత తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్టేడియం వద్ద భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటంతో పరిస్థితిని పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉద్యోగాల కోసం పెద్ద సంఖ్యలో యువత తరలిరావడం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## ఘట్‌కేసర్‌లో యువతి మిస్సింగ్

తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఘట్‌కేసర్:



హైదరాబాద్ శివార్లలోని ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 20 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రోషిణి అస్తానే కనిపించకుండా పోవడంతో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఘట్‌కేసర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లా, లాంజీ మండలం, నింటోలా గ్రామానికి చెందిన అనిత అస్తానే (42) తన కుమార్తె రోషిణితో కలిసి ఉపాధి కోసం కొంతకాలం క్రితం ఘట్‌కేసర్‌కు వచ్చింది. ప్రస్తుతం వీరు బుగ్గబాయి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అనిత కూలీ పనులు చేస్తుండగా.. ఆమె కుమార్తె రోషిణి ఘట్‌కేసర్‌లోని కృష్ణ మార్ట్‌లో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 6న ఉదయం సుమారు 9 గంటల సమయంలో రోషిణి విధులకు వెళ్లింది. అయితే సాధారణ సమయానికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆమెను సంప్రదించేందుకు ప్రయత్ని ంచగా రోషిణి ఉపయోగించే రెండు మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె పనిచేసే కృష్ణ మార్ట్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో గాలించారు. బంధువులు, స్నేహితులు, పరిచయస్తులను సంప్రదిం చినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. చివరకు రోషిణి తల్లి అనిత అస్తానే ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఎక్కడికి వెళ్లింది, ఆమె అదృశ్యానికి కారణాలేమిటనే కోణాల్లో పోలీ సులు ఆరా తీస్తున్నారు. రోషిణి ఆచూకీ లేదా ఆమెకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

## 11 మందిని కాపాడిన ఫైర్ సిబ్బంది

తెలంగాణ పత్రిక ఆగస్టు 8 హైదరాబాద్:



హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11లోని బీఆర్కే న్యూస్ భవనంలో మంగ ళవారం అగ్నిప్రమాదం సంభవించింది. భవనం సెల్లార్‌లో ఉన్న దారువాలా వైన్ మార్ట్ స్టాక్ స్టోరేజీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కొద్దిసేపటికే మంటలు వేగంగా వ్యాపించడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సెల్లార్ నుంచి దట్టమైన పొగలు, మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొ చ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాద సమయంలో భవనంలో చిక్కుకున్న 11 మందిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిప్రమాదం కారణంగా స్టాక్ స్టోరేజీలో భారీగా మద్యం నిల్వలు దగ్ధమైనట్లు సమాచారం. అయితే మంటలు ఎలా చెలరేగాయి? షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరేదైనా కారణం ఉందా? అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంలో ఆస్తి నష్టం ఎంతమేర జరిగిందనే దానిపై కూడా అధికారులు అంచనా వేయాల్సి ఉంది. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చేందుకు ఫైర్ సిబ్బంది చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, నష్టం అంచనా అధికారులు వెల్లడించాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కూడా వివరాలు సేకరిస్తున్నారు.

# నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు

ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్స వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసు లోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు. "మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమ య్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లా డుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకో వట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెం ట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పంది స్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించ డంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి. అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.

# మూసీ సుందరీకరణకు తొలి అడుగు..

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవనం, సుందరీకరణ ప్రాజెక్టు పనుల్లో కీలక ముందడుగు పడింది. ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న మొదటి దశ (ఫేజ్-1) పనులకు రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (ఎస్‌ఈఐఏఏ) ఆగస్టు 5న ముందస్తు పర్యావరణ అనుమతులు (ఈసీ) జారీ చేసింది. ఈ అనుమతి లభించడంతో, దసరా పండుగలోపే టెండర్లను ఆహ్వానించి పనులను ప్రారంభించేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) కసరత్తు వేగవంతం చేసింది. హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే ఈ ప్రాజెక్టును 2030 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 21 కిలోమీటర్ల మేర 'వి' ఆకారంలో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. దీని కోసం మొత్తం రూ. 7,055 కోట్లు ఖర్చు చేయనుండగా, పనులు ప్రారంభమైన నాటి నుంచి రెండేళ్లలోగా, అంటే 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది. ఈ నిధులతో నదికి ఇరువైపులా 30 మీటర్ల వెడల్పుతో రోడ్లు, సర్వీసు రోడ్లు, ఫుట్‌పాత్‌లు నిర్మిస్తారు. మురుగునీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు, పంపింగ్ స్టేషన్లు, వరద నియంత్రణకు చెక్ డ్యామ్‌లు ఏర్పాటు చేస్తారు. వీటికి తోడు పచ్చటి కారిడార్లు, పార్కులు, సాంస్కృతిక కేంద్రాలను కూడా నిర్మించనున్నారు. నదిలో సహజ ప్రవాహానికి ఆటంకం కలగకుండా వర్షాకాలంలో 30 శాతం, ఇతర సమయాల్లో 20 శాతం నీటి ప్రవాహం ఉండేలా చూడనున్నారు. మొదటి దశ కోసం మొత్తం 495 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఇందులో 158 ఎకరాల ప్రభుత్వ, 146 ఎకరాల పట్టా, 30 ఎకరాల రక్షణ శాఖ భూములతో పాటు 126 ఎకరాల నదీ పరివాహక ప్రాంతం ఉంది. ఈ పరిధిలో 639 శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే 2,660 చెట్లలో చాలావాటిని మరోచోటికి తరలించనున్నట్లు, తప్పనిసరిగా తొలగించాల్సి వస్తే 1:10 నిష్పత్తిలో కొత్త మొక్కలు నాటనున్నట్లు అధికారులు తమ నివేదికలో స్పష్టం చేశారు. మొత్తం మీద, కీలకమైన పర్యావరణ అనుమతులు లభించడంతో మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు మొదలుకానుండటంతో హైదరాబాద్ మహానగరానికి ఇది కొత్త శోభను తీసుకురానుందని ప్రభుత్వం భావిస్తోంది.

# విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**-వర్షాకాలంలో పాఠశాలల్లో అప్రమత్తత తప్పనిసరి**
**-ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించాలి**
**-డీఈఓ సత్యనారాయణమూర్తి**

తెలంగాణ పత్రిక ఆగస్టు 8

వర్షాకాలంలో విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సూచనలు, ఆదేశాల మేరకు ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కేజీబీవిలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూల్స్‌తో పాటు ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు సైతం విద్యార్థుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**భవన భద్రతపై ప్రత్యేక నిఘా**

వర్షాలు, వరదలు, ఉరుములు, మెరుపులు, పాఠశాల భవనాల భద్రత, విద్యుత్ ప్రమాదాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, ఆహార భద్రత, రవాణా భద్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఎంఈఓ తన పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల భద్రతా పరిస్థితులను ప్రతిరోజూ పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాలు, వంటశాల, పరిసరాలను తనిఖీ చేసి ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, పగుళ్లు ఏర్పడిన గోడలు, బలహీనమైన ప్రహరీ గోడలు, పైకప్పులు, రేకుల షెడ్లను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో విద్యార్థుల ప్రవేశాన్ని నిరోధించాలని సూచించారు.

**వరద నీటితో విద్యార్థులు వెళ్లకుండా చర్యలు**

చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, రిజర్వాయర్ల సమీపంలోని పాఠశాలల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు వరద నీరు, వాగులు, కాలువలు లేదా కల్వర్టులు దాటి పాఠశాలకు రావడం, వెళ్లడం జరగకుండా చూడాలన్నారు. పాఠశాలల్లోని గుంతలు, బహిరంగ డ్రైనేజీలు, ఇతర ప్రమాదకర ప్రదేశాలను వెంటనే మూసివేయాలని ఆదేశించారు.

**డెంగ్యూ, మలేరియా నివారణకు చర్యలు**

వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పాత టైర్లు,



బకెట్లు, డబ్బాలు, ప్లాస్టిక్ పాత్రలు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ట్యాంకులు, డ్రమ్‌లు, ఇతర నిల్వ పాత్రలను మూతలతో కప్పి ఉంచాలని, ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన.. సురక్షిత ఆహారం**

పీఎం పోషణ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌లో విద్యార్థులకు అందించే ఆహారం తాజాగా, పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండేలా హెచ్ఎంలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. వంటశాలలు, ఆహార నిల్వ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, ముడి పదార్థాలు, వండిన ఆహారాన్ని వేర్వేరుగా నిల్వ చేయాలని తెలిపారు. పాడైన లేదా అనుమానాస్పద ఆహారాన్ని విద్యార్థులకు అందించరాదని స్పష్టం చేశారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులు భోజనానికి ముందు, మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కునేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.

**ఉరుములు.. మెరుపుల సమయంలో అప్రమత్తత**

భారీ వర్షాలు, ఉరుములు, మెరుపుల సమయంలో క్రీడలు, అసెంబ్లీ, ఇతర బహిరంగ కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేసి విద్యార్థులను సురక్షిత భవనాల్లో ఉంచాలని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద, బహిరంగ మైదానాల్లో, నీటి వనరుల సమీపంలో విద్యార్థులు ఉండకుండా చూడాలని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, బహిర్గతమైన వైర్లు, తడిసిన విద్యుత్ పరికరాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**స్కూల్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు**

విద్యార్థుల రవాణాకు ఉపయోగించే బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలను వర్షాకాలంలో ప్రత్యేకంగా తనిఖీ చేయాలని సూచించారు. టైర్లు, బ్రేకులు, స్టీరింగ్, లైట్లు, వైపర్లు తదితరాలు సక్రమంగా ఉన్నాయో పరిశీలించాలని తెలిపారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ , పెర్మిషన్ , ఇన్సూరెన్సు వంటి తప్పనిసరి పత్రాలు లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. అటవీ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై పడిపోయిన చెట్లు, కొమ్మలు, మట్టి, రాళ్లు వంటి అవరోధాలను సంబంధిత శాఖల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.

**కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రత్యేక పర్యవేక్షణ**

కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో బాలికలు, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వసతి గదులు, పడకలు, పరుపులు, దుప్పట్లు, బాత్‌రూమ్‌లు, పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా, సురక్షితంగా ఉంచాలని తెలిపారు. సేఫ్టీ ౘ సెక్యూరిటీ గైడ్లైన్స్ ప్రకారం భద్రతా తనిఖీలు, సేఫ్టీ ౘ సెక్యూరిటీ ఆడిట్ అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ ప్రతి ఎంఈఓ పాఠశాలల్లో భవన భద్రత, నీటి నిల్వలు, దోమల పెంపక ప్రాంతాలు, పాముల ప్రవేశ మార్గాలు, ఆహార భద్రత, విద్యుత్ భద్రత, రహదారి పరిస్థితులు, చెట్ల వల్ల కలిగే ప్రమాదాలు, రవాణా భద్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో నమోదు చేసి సంబంధిత శాఖలకు తెలియజేయడమే కాకుండా, అవి పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెచ్ఎం , తల్లిదండ్రులు, ఆరోగ్య, విద్యుత్, రవాణా, పోలీస్, ఫైర్ తదితర శాఖల అధికారుల సంప్రదింపు వివరాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

**సమన్వయంతోనే విద్యార్థుల భద్రత**

ఏదైనా ప్రమాద సూచన లేదా అవాంఛనీయ పరిస్థితి కనిపించిన వెంటనే సంబంధిత ఎంఈఓ , డీఈఓ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్అండ్బీ , విద్యుత్, రవాణా, పోలీస్, ఫైర్, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143